జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 1-7-2024

పేజీలు :8



## హ్యాట్సాఫ్ టీం ఇండియా



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 30 ప్రజా జ్యోతి:** టీ ట్వంటీ క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ ఘన విజయం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ ట్వంటీ వరల్డ్ కప్ లో భారత్ విజయం తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి అభినందనలు తెలిపారు. టీం ఇండియా ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు , క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని ఆకాక్షించారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- సంపద సృష్టిస్తాం సంపదను ప్రజలకు పంచుతాం
- మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- ఖమ్మంలో స్తంభాద్రి ఆసుపత్రిని ప్రారంభించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క
- మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఖమ్మం ప్రతినిధి, జూన్ 30 ప్రజా జ్యోతి: రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి, ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిర మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర సంపద రాష్ట్ర ప్రజలకు చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను తీసుకువచ్చిందని అన్నారు. గత దశాబ్ద పాలనలో అప్పుల పాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని చెప్పారు. సంపదను సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్ప చెప్తామని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకై తమ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక

మిగతా 4లో



## అన్ని మండలాలలో లింక్ రోడ్లు పూర్తి చేస్తా.

గాంధీనగర్ నుండి బొప్పారం రోడ్డుకు శంకుస్థాపనలో. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

5 లో





## సింగరేణి వై జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం





**సత్తుపల్లి,జూన్ 30:( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ఖమ్మం టు రాజమండ్రి జాతీయ రహదారిపై కిష్టారం సింగరేణి వై జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాజమండ్రి వెళుతుండగా రాజమండ్రి నుండి ఖమ్మం వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పనేండూ మందికి స్వల్ప గాయాలు కాగా డీజిల్ ట్యాంకర్ డ్రైవర్ లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. డ్రైవర్ నీ పోలీస్, సింగరేణి సిబ్బంది నలభై నిమిషాలు శ్రమించి బయటకు తీసి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో హైవే రోడ్డుపై కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి.

## బాలు జయంతి-పాటలతో నివాళి

### నాపాట పంచామృతం-బాలు శృతి గీతాంజలి అనే పాటల కార్యక్రమం

**ఖమ్మం టౌన్, జూన్ 30 ప్రజా జ్యోతి:** స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం నాడు గాన గాంధర్వ్యులు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం 78వ జయంతి ఉత్సవ సందర్భంగా నా పాట పంచామృతం బాలు స్మృతి గీతాంజలి అను కార్యక్రమాన్ని మొగిలి ఎంటర్టైన్మెంట్, మొగిలి గుణకర్ వారి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సభాధ్యక్షులుగా సుధా, మాధవరావు, ముఖ్యఅతిథిగా సంఘ సేవకులు అన్నం శ్రీనివాసరావు, కార్యక్రమం కన్వీనర్ శేషు



కొత్తపల్లి, కో కన్వీనర్ ముత్త మాల ప్రసాద్ జిల్లేపల్లి రమేష్, ఆర్గనైజర్ నాగసాయి పాల్గొన్నారు. యాంకర్ , గాయని పుసులూరి శ్రీలత, నేపద్య గాయకులు అల్లి శంకర్, కావేరి రామారావు కీర్తి, క్రాంతి ,లక్ష్మణ్ సత్యానందం పాల్గొని వివిధ రకాల పాటలను పాడి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు.

# పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

**సత్తుపల్లి జూన్30 ప్రజా జ్యోతి ఆర్. సి :** మన్ కి బాత్ కార్యక్రమం లో భాగంగా సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఆచంట నాగస్వామి ఆధ్వర్యంలో, నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని అయిన సందర్భంగా మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణ యువకులతో కలిసి వీక్షించారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు మరియు జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు సమక్షంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మాతృమూర్తి పేరు మీదుగా ఒక మొక్క నాటాలని, దాని పర్యవేక్షణ తీసుకొని పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతరించిపోతున్న పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, రాబోయే తరానికి ముప్పు ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరూ విధిగా పాటించి, అటవీ ప్రాంతం నానాటికి అంతరించిపోతుందని, అడవిని అభివృద్ధి చేస్తేనే భవిష్యత్తు ఉంటుందని ప్రస్తుతం భయంకరమైన వేడిని చవిచూస్తున్నామని,



ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుంటే భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ రహీమ్ తుల్లా ,ఆచంట సుబ్రహ్మణ్యం, మన్నేని నరసింహం మూర్తి, మెరుగు శేషగిరిరావు, కార్తీక్, అశోక్, విజయ్, శివ యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

**ఖమ్మం ప్రతినిధి, జూన్ 24 ప్రజాజ్యోతి:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతు రుణమాఫీ చేసి రైతుల శ్రేయస్సు కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల్ల దుర్గాప్రసాద్ అన్నారు. రైతు రుణమాఫీ నిర్ణయం తీసుకున్న సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనకొల్లు నీరజ, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, మిక్కిలినేని నరేంద్ర, తుపాకుల ఎలగొండ స్వామి, కొత్త సీతారాములు, వడ్డే బోయిన నరసింహారావు దనాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్లు కమర్తపు మురళి,దుద్దు కురి వెంకటేశ్వర్లు,కొత్తపల్లి నీరజా, పాలవు వెంకటరమణ, మల్లీడు వెంకటేశ్వర్లు, మల్లీడు జగన్,పల్లెబోయిన



చంద్రం గజ్జల వెంకన్న, లకావత్ సైదులు,మందడపు మనోహర్,పుచ్చకాయల వీరభద్రం, అబ్దుల్ రషీద్, తాత రఘురాం,బమ్మిడి శ్రీనివాస్,కమతం రామకృష్ణ,పాలకుర్తి నాగేశ్వరరావు, బాణాల లక్ష్మణ్, తల్లాడ రమేష్, కలవకుంట్ల గొపాల్,ధనలా వెంకటరమణనాగుల్ మీరా, గుంటుపల్లి శ్రీదేవి,మేదరమట్ల స్వరూపారాణి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# ఎమ్మార్పీఎస్ ముత్తారం గ్రామ కమిటీ ఎన్నిక

**ముదిగొండ జూన్ 30(ప్రజా జ్యోతి) :** మండలపరిధిలో ముత్తారం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు నూకల నాగేశ్వరావుమాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాల నేపథ్యంలో జిల్లా,మండల,గ్రామ కమిటీలు పునర్నిర్మాణం చేయాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వ్యవస్థాపకఅధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలు నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈనెల 7న వరంగల్ కేంద్రంగా జరిగే ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి కార్యకర్తల కవాతును జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నారపొంగు నరేందర్,ఉపాధ్యక్షులు అమరగాని రామారావు గౌడ్,ప్రధాన,సహాయ కార్యదర్శులుగా కె నాగరాజుమాదిగ,ఎల్ గోపి మాదిగ,ప్రచార కార్యదర్శి పి సుధాకర్ మాదిగ, గౌరవ అధ్యక్షులుగా నారపొంగు శ్రీను,నారపొంగు జాని,గౌరవ సలహాదారులుగా ఎల్ వెంకటేశ్వర్లు, నారపొంగు కిరణ్,అడపా నాగేంద్రబాబుమాదిగ, ఎల్ ప్రసాద్,తోపాటు,మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పి మండల నాయకులు పడిశాల నాగేశ్వరరావు,ఎల్ వీరభద్రం,బొడ్డు అనిల్ మాదిగ, నవీన్,ఉపేందర్,నాగరాజు,శివ,ప్రకాష్,విజయ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





## దశదినకర్మలో పాల్గొన్న మంత్రి తుమ్మల.

**సత్తుపల్లి జూన్30 ప్రజా జ్యోతి. ఆర్. సి:** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ ఉమా వారి మాతృమూర్తి సంపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆదివారం దశదిన కర్మ కావడంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు, చల్లారి వెంకటేశ్వరరావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కంటే అప్పారావు, ఇమ్మినేని ప్రసాద్ ,దొడ్డ శ్రీనివాసరావు, కొప్పుల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పువ్వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించిన మువ్వా

**సత్తుపల్లి జూన్30 ప్రజా జ్యోతి. ఆర్. సి:** కాకర్లపల్లి గ్రామానికి చెందిన పువ్వాళ్ళ ఉమా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వారి మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందడంతో, దశదినకర్మ ఆదివారం కావడంతో టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) మానస నాని, ధారావత్ నాగరాజు, సాయిరాం, ఈదుపుగంటి రామకృష్ణ, గొలుసు ఏసుబాబు, భాస్కర్, మన్నేని రాంబాబు, కాంగ్రెస్ నాయకులు



# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమములో పాల్గొన్న తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 30 ప్రజా జ్యోతి:** మాజీ కార్పొరేటర్ నీలం కృష్ణ మనవరాలు, మనవడు బృంద, గమన్ ల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఆయన వెంట నగర మేయర్ పునకొల్లు నీరజ, కమర్తపు మురళి,తుపాకుల ఎలగొండ స్వామి,కొప్పెర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. పరామర్శ త్రీ టౌన్ లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతరబోయిన భద్రం మాతృమూర్తి తిరుపతమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నేడు జరిగే రాజభవన్ ముట్టడిని విజయవంతం చేయండి

**పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్**

ఖమ్మం టౌన్, జూన్ 30 ప్రజా జ్యోతి: పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లెనిన్ నగర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో జరిగింది. నీట్ పరీక్షలు రాసిన వైద్య విద్యార్థుల కు న్యాయం చేయాలనీ, దేశవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని, పరీక్షలు రద్దు చేసి, తిరిగి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్న, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం ప్రకటించడం లేదని వారు అన్నారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ.. పరీక్షలు జరిగి నేటికీ 25 రోజులు గడుస్తున్నా నీట్ విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను కలుద్దామని, సమస్య గురించి చర్చిద్దామని అపాయింట్మెంట్ కోరినా ఇవ్వలేదని, కనీసం కలవడానికి అవకాశం కల్పించలేదు అని కావున జులై 1న రాజ్ భవన్ ను ముట్టడించాలని అన్ని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు నిర్ణయం తీసుకున్నాయి అని . జులై 1 న వేలాది సంఖ్యలో విద్యార్థులు హాజరై రాజ్ భవన్ ముట్టడికి స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, పేపర్ లీకేజ్ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్. నీట్ ఎగ్జామ్ రద్దుచేసి, ఎంబిబిఎస్ అర్హత పరీక్షను రాష్ట్రాలకు నిర్వహించుకునేలా అధికారం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు .. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా నాయకులు సాగర్ రామకృష్ణ, భాను తదితరులు పాల్గొన్నారు.



# జులై 4న గ్రామ గ్రామాన దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సభలు జరపండి

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్**




**తిరుమలాయపాలెం, జూన్ 30, ప్రజా జ్యోతి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలను, భూస్వాములను గడగడలాడించి ప్రజల కోసం ప్రతిఘటన పోరాటంలో అసువులు బాసిన తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట%శీ%లో కడవెండి గ్రామం దొడ్డి కొమురయ్య ముందు వరసలో నిలబడి నాటి దొరల అహంకారానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన వారిలో ముందుబాగన నిలబడిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని దొర రామచంద్రారెడ్డి అనుచరులు తమ ఆయుధాలతో అతన్ని హతమార్చారు ఆ పోరాట స్ఫూర్తితో నేడు దేశంలో హిందూ మతోన్మాద ఫాసిజం పెరిగిపోయిందని దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాటి నుండి నేటి వరకు దున్నేవారికి భూమి దక్కకుండా భూస్వాములు రూపం మార్చుకొని వేలాది ఎకరాలను రియల్ ఎస్టేట్ రూపంలో దాచుకుంటున్నారని వారు అన్నారు. పరిశ్రమల పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను దోచుకు తింటున్నారన్నారు. ఆదివాసీలను, గిరిజనులను, పేద ప్రజలను అణచివేసే కుట్రలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో దొడ్డి కొమరయ్య లాంటి త్యాగాలను నెమరు వేసుకుంటూ మరో స్వతంత్ర పోరాటానికి ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో తిరుగుబాటుకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండలకార్యదర్శి గొర్రెపాటి రమేష్, మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి, ఆడపు నగేష్ , బింగిశ్రీను, వల్లపు బిక్షం, సకినాల వెంకన్న, కందిపాటి ఉపేందర్, రామకృష్ణ, గురవయ్య, ఎన్నబోయిన ఉప్పయ్య, ఆనగంటి లింగయ్య, గొర్రెపాటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి ని ఖండిస్తూ ప్రజా సంఘాల నిరసన

**భూ మాఫీయా దౌర్జన్యాలను, దందా లను వ్యతిరేకించాలి**

**ఖమ్మం టౌన్, జూన్ 30 ప్రజా జ్యోతి:** భూమికి సంబంధించిన వివాదం కోర్టు పరిధిలో ఉండగా కొందరు భూ మాఫీయా గా తయారై స్థలం తమదేనంటూ ఆ భూమిలో ప్రవేశించి, అక్కడున్న మహిళలపై దౌర్జన్యం , పాశవిక దాడి చేయడానికి ఖండిస్తూ ఆదివారం జిల్లా పరిషత్ సెంటర్ లో పలు ప్రజా సంఘాలు నిరసన ప్రకటించాయి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి , మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ బాధ్యులు ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు మాట్లాడుతూ మహిళలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక స్థల వివాదం కోర్టు పరిధిలో ఉండగా ఇరుపక్షాలు ఆ స్థలంలో ప్రవేశించకూడదని , కోర్టు తుది తీర్పు వచ్చేవరకు ఉండకుండా వాసిరెడ్డి శ్రీనివాస్ మరి కొందరు ఆ స్థలంలో ప్రవేశించి , ఈ స్థలం తమదేనంటూ మహిళలపై దాడికి దిగటం హేయమైన చర్య అన్నారు. ఇలా ఒకసారి కాకుండా పలుసార్లు కూడా దాడులకు పాల్పడటం గమనిస్తుంటే కొంతమంది స్థానిక అధికారుల అండదండలు ఉన్నట్లు కనిపిస్తుందనీ ఆరోపించారు. ఖమ్మం నగరంలో ఒక భూ మాఫియా కొత్తగా తయారై భూ దందాలకు పాల్పడుతున్నట్లుగా ఈ ఉదంతం స్పష్టం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు వలె ఖమ్మం నగరంలో కూడా భూ మాఫియా తయారైందని , అధికారులు దీనిపై దృష్టి సారించకుండా వదిలి వేస్తే ప్రభుత్వ భూములను కూడా ఈ మాఫియా కబ్జా చేయడం ఖాయమన్నారు. ఈ స్థలం తమదే అని అంటున్న వాసిరెడ్డి శ్రీనివాస్ ఇందులో రాజకీయ నాయకులను లాగడం ఎందుకని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కూడా వాస్తవాలను పరిశీలించకుండా గుడ్డిగా ఒక వ్యక్తిని నమ్మడం సమాజ సం కాదన్నారు. కోర్టు, పోలీసుల వ్యవస్థ ఉండగా క్రిమినల్స్




తరహాలో వాసిరెడ్డి శ్రీనివాస్ వంటి వ్యక్తులు చట్టాన్ని తమ చేతులు తీసుకోవడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. పదేపదే ఈ విధమైన దౌర్జన్యాలకు పాల్పడితే క్షమించేది లేదని , ప్రజాస్వామ్య బద్ధంగానే తాము ఈ సమస్యను ఎదుర్కొంటామని , దీనిపై మరింత ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పేల్లూరి విజయకుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బాలిని భాస్కర్ రెడ్డి , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , బాధితులు చేపూరి సంధ్యారాణి , శ్రావణి , నైనీషా, మలీదు నవజ్యోత్ , వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరావు, రవీందర్ నాయక్ , మహిళా నాయకురాలు అనంత లక్ష్మి , ధనలక్ష్మి, స్వరూప ,చంద్రకళ, జయ, మరియ కుమారి ,జ్యోతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ లో ఉచిత మెడికల్ క్యాంపు

**ఖమ్మం టౌన్, జూన్ 30 ప్రజా జ్యోతి:** పాత బస్టాండ్ లో ఆదివారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో భజరంగ్ దళ్ - ఖమ్మం జిల్లా శాఖ మరియు మాస్టర్ (ఇకే) ఆధ్యాత్మిక సేవా సంస్థ ఖమ్మం శాఖ బృందం వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహించారు . పాత బస్టాండ్ కు వచ్చి పోయే ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని విజయవంతం చేశారు . షుగరు , బిపి , థైరాయిడ్ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు . వి హెచ్ పి జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ , కార్యదర్శి బొడ్డు కృష్ణ లు మాట్లాడుతూ రాబోయే సీజన్ వ్యాధులను నియంత్రించడానికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించామని అన్నారు . ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్న ప్రయాణికులకు మరియు ఆటో కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ముందు ముందు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పెట్టడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాములు , రాఘవ , శ్రీనివాస్ , సుందర్ సాయికుమార్ , పరిషత్ నగర అధ్యక్షులు టీవీ రాజు , కోశాదికారి పసుమర్తి శ్రీనివాస్ , భజరంగ్ దళ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ ఉపాధ్యాయుడు రాజారావు కి గణ సన్మానం



**ఎర్రుపాలెం, జూన్ 30, ప్రజాజ్యోతి :** మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా బోధిస్తూ ఉద్యోగ విరమణ చేసిన టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు బండారుపల్లి రాజారావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల సహ ఉపాధ్యాయులు వెంకటేశ్వర అధ్యక్షతన చొప్పకట్లపాలెం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ రాజారావు 23 సంవత్సరాలు పైగా ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతగా పనిచేసి ఎందరో విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థానానికి ఎదగడానికి కృషి చేశారు. అలాగే ఉపాధ్యాయ సమస్యలపై వివిధ సందర్భాల్లో జరిగిన పోరాటాల్లో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయులు చైతన్యాన్ని నింపారు. వారి సేవలు భవిష్యత్తులో మరింతగా ఉపయోగపడాలని పేదల జీవితాల్లో వెలుగు నివ్వాలని కష్టజీవులకు అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నానాటికి పిల్లల సంఖ్య తగ్గిపోతుంది అని తెలిపారు. భవిష్యత్తులో ఇదే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువ ప్రాంతాల్లో కనుమరుగే పరిస్థితి వస్తుంది. అందుకోసం వెంటనే ప్రభుత్వ పాఠశాలలో కేజీ తరగతులు ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని కోరారు. స్కావెంజర్లను ప్రభుత్వం నియమించాలని ఆయన కోరారు. ప్రమోషన్స్, బదిలీలపై వెళ్లిన పోస్టుల్లో తక్షణమే ఉపాధ్యాయులు నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తుని చక్కదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నాగూర్ వలి, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ఎరుపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు అనుముల కోటేశ్వరరావు, బండారు నాగరాజు మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి లంకా నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు రాజేష్, మహేంద్ర, కుమార్, సురేష్ , నీలం అజయ్ కుమార్, సైదారావు, మధిర మండల అధ్యక్షుడు కార్యదర్శి వినోద్ రావు, వీరయ్య విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయులు, మీరాఖాన్, సాంబయ్య, హెచ్ ఎస్ శర్మ మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, కస్తూరిబాయి రాజారావు గారి కుటుంబ సభ్యులు రామారావు, రమణయ్య, కోటేశ్వరరావు, కృష్ణారావు, మణికుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం



సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.

**ఆసుపత్రి ప్రారంభం, అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7 గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఉదయం 11గంటలకు ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్‌ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి మూడవ అంతస్తులో క్యాత్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. అక్కడి నుంచి చింతకాని మండలం గాంధీనగర్ కు చేరుకొని రూ.175 లక్షలతో గాంధీనగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మధిర మండలం వంగవీడు గ్రామానికి చేరుకొని రూ. 30 కోట్లతో బోనకల్లు- అల్లపాడు- వంగవీడు గ్రామాల వరకు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 285 లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకొని రూ. 275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం మాటూరు గ్రామానికి చేరుకొని రూ. 500 లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారి పొడవున ఆయా గ్రామాల ప్రజలు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలికారు. ఉపముఖ్యమంత్రి పర్యటనలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎస్ఇ పిఆర్ చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పి.ఆర్. ఇఇ వెంకటరెడ్డి, మిషన్ భగీరథ ఇ ఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నక్షత్ర డిలైట్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**కల్లూరు జూన్ 30(ప్రజా జ్యోతి):** కల్లూరు మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన నక్షత్ర డిలైట్ మల్టీ క్యూసన్ రెస్టారెంట్ ను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన ఫుడ్ అందించి వారి అభిమానాన్ని పొందాలని, వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని రెస్టారెంట్ యాజమాన్యం డోలు వంశీ,పొన్నంనేని మహేష్,పొన్నంనేని రామకృష్ణ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు,అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,భాగం ప్రభాకర్ చౌదరి,ఏనుగు సత్యంబాబు ,సత్తుపల్లి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆళ్ళకుంట నరసింహారావు,ముచ్చారం మాజీ సర్పంచి శ్రీనివాసరావు, సరాబు వెంకటేశ్వరావు, చెన్నూరు కెవిఆర్,పెద్దబోయిన శ్రీనివాసరావు,మట్టా రామకృష్ణ,యాసా శ్రీకాంత్, టైలర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## టీం ఇండియా కు అభినందనలు



**సత్తుపల్లి జూన్30 ప్రజా జ్యోతి. ఆర్. సి:** ఎన్నో సంవత్సరాల నాటి కల శనివారం రాత్రి సౌత్ ఆఫ్రికా తో భారత్ తలపడిన టి20 వరల్డ్ కప్పులో భారత్ చేసుకోవడం ఆనందకరంగా ఉందని మున్సిపల్ చైర్ మెన్ కూసం పూడి మహేష్ అన్నారు. ఆత్మవిశ్వాసం దృఢ సంకల్పం టీం వర్క్ తో పనిచేయాలనే తపన ఇవన్నీ ఉంటే ఏ విషయంలోనైనా విజయం సాధించవచ్చు అని, దీనికి ప్రత్యేక ఉదాహరణ మన భారతదేశం క్రికెట్ టీం ఉదాహరణగా చెప్పుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా టీమిండియా క్రికెట్ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## టీం ఇండియాకు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు



**కారేపల్లి, జూన్ 30 ప్రజా జ్యోతి:** టి20 క్రికెట్ పోటీలో దక్షిణాఫ్రికా ను ఓడించి వరల్డ్ కప్ ను గెలుచుకున్న భారత్ క్రికెట్ జట్టుకు కాంగ్రెస్ నాయకుడు పెద్ద బోయిన ఉమా శంకర్ అభినందనలు తెలిపారు. సింగరేణి మండలం తొడితల గూడెంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ కప్పును గెలిచి, దేశం గర్వపడేలా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. కీలకమైన దశలో బుమ్రా తెలివైన ఓవర్, సూర్యకుమార్ పట్టుకున్న అద్భుతమైన క్యాచ్, పాండ్యా పొదుపైన చివరి ఓవర్... ఇవే మ్యాచ్ గెలిపించిన టర్నింగ్ పాయింట్స్ అన్నారు. ఉద్వేగం.., ఉత్కంఠ.., ఉత్సాహం.., చెవులకు వినిపించిన ఊపిరిశబ్దం.. పడిపోయాం అనుకున్న క్షణంలో.. పట్టుదలతో ఆడి ప్రపంచకప్ గెలుచుకున్న.. మధురక్షణాలు.. మరచిపోలేనివని జయహో.. భారత్ అని, అది...క్యాచ్ కాదు..సాక్షాత్తు.. ప్రపంచకప్ అని, టి-20 ప్రపంచకప్ గెలిచిన భారత్.. భారతీయుల కలలు సాకారం చేసిన ఆటగాళ్లు, ముందు ముందు మరిన్ని విజయ శిఖరాలు అధిరోహించాలని ఉమా శంకర్ ఆకాంక్షించారు.

## రైతుభరోసా తోపాటు ఉచిత వైద్యం అందించాలి

**సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి**



**కారేపల్లి, జూలై 30 ప్రజా జ్యోతి:** ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతు కుటుంబానికి రైతుభరోసా తో పాటు నగదురహిత పూర్తి ఉచిత వైద్యం అందించాలని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి అన్నారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో ఆదివారం ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబంలో కుటుంబ సభ్యులందరికీ కలిపి ఎన్ని ఎకరాలు భూమి ఉన్నా, ఐదు ఎకరాల భూమికి మాత్రమే రైతు భరోసా అందించాలన్నారు. అదేవిధంగా ఒక రైతు కుటుంబం లో కుటుంబ సభ్యులందరికీ కలిపి మొత్తం 5 ఎకరాలలోపు భూమి ఉంటే ఆ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగస్తులకు ఇచ్చిన విధంగానే నగదురహిత వైద్యం అందించాలని,ఈ పథకంలో రైతుకూలీలను కూడా చేర్చి వ్యవసాయ కూలీల కుటుంబానికి కూడా నగదురహిత వైద్యం అందించాలన్నారు. ఇందుకోసం రైతు కుటుంబం వద్ద సంవత్సరానికి కనీస రుసుం గా ఎంతో కొంత సభ్యత్వ రుసుము వసూలు చేసినా పర్వాలేదు కానీ, వారికి చిన్న జ్వరం వచ్చినా నగదు రహిత వైద్యం అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో సంవత్సరంలో ఒక రోజు రైతు దినోత్సవం నిర్వహిస్తే బాగుంటుందని, రైతు దినోత్సవంతో పాటు ఒక వారం రైతు వారోత్సవాల పేరుతో మంత్రులు,ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో రైతులతో మమేకం అయ్యేందుకు వారోత్సవాలు నిర్వహించి, గ్రామాల్లో పర్యటిస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.



**చింతకాని జూన్ 30 ప్రజా జ్యోతి:** పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త పగిడిపల్లి గోపాల్... జమ్ముల చింతకాని.. మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పగిడిపల్లి ఏసు తండ్రి పగిడిపల్లి గోపాల్ దశదినకర్మ కి హాజరై సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పగిడిపల్లి గోపాల్ తను మరణించేంతవరకు పార్టీ క్రమశిక్షణ కార్యకర్తగా ఉన్నారని గుర్తు చేశారు నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు వేపూరి రవీంద్రబాబు, దొండపాటి రమేష్, తాటి వెంకటేశ్వర్లు, పావులూరి మల్లికార్జున్, తోట రామాంజనేయులు, ఆదినారాయణ, అబ్బూరి మహేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారుద

### గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రెపరెపలాడాలి

**ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షులుగా తోటపల్లి చిన్న సైదులు మాదిగ ఎన్నిక**

**బోనకల్,జూన్ 30,ప్రజా జ్యోతి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన మండల కమిటీ సమావేశం కంచర్ల ప్రభాకర్ అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల ఇంచార్జ్ చిలక నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలో జులై 7న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ పండుగను మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే,బాబు జగ్జీవన్ రావుల చిత్రపటాలను స్మరించుకొని జెండా ఆవిష్కరణను,డ్రెస్ కోడ్ (వైట్ షర్ట్ బ్లాక్ పాయింట్) ధరించుకొని మాదిగల ఆత్మ గౌరవ కవాతును నిర్వహించాలని తెలియజేశారు.ఈ సమావేశంలో బోనకల్ మండల ఎంఆర్పీఎస్ నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఉపాధ్యక్షులుగా మర్రికంటి గంగాధర్ మాదిగలు ఎన్నికయ్యారు. తాళ్లూరి ప్రకాశం మాదిగ -ప్రధాన కార్యదర్శి,పాటిబండ్ల నవీన్ మాదిగ-అధికార ప్రతినిధి,వేల్పుల అర్జున్ మాదిగ -కార్యదర్శులు ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ, కోట చిన్న గురవయ్య మాదిగ. ఎమ్మెస్ ఎఫ్ నాయకులు గద్దల ఉపేందర్, కోట గోపి,కర్లకుంట సుధాకర్, పెరబత్తిని జాషువా, గొల్లమందల రాజేష్, నవీన్,రమేష్,రామారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని మండలాలలో లింక్ రోడ్లు పూర్తి చేస్తా.





**చింతకాని. జూన్ 30 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో మధిర నియోజకవర్గానికి ఒక ప్రత్యేకమైన సముచిత స్థానాన్ని కల్పించడానికి శ్రీకారం చుడతానని తెలంగాణ డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మరియు విద్యుత్ శాఖ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం మండల పరిధిలో గాంధీనగర్ నుండి బొప్పారం గ్రామానికి వెళ్లే లింకు రహదారికి బిటి రోడ్డు 1.75 లక్షల వ్యయంతో నిర్మించేందుకు ఆయన శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. శంకుస్థాపనకు హాజరైన భట్టి విక్రమార్క కు కోలాటం నృత్యాలతో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో మధిరలో ఉన్న అన్ని లింకు రహదారుల నిర్మాణానికి పునాదులు వేస్తానని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఇప్పటివరకు వేల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మధిర నియోజకవర్గం ఒక టూరిజం ప్లేసుల గుర్తుండిపోయేలా చేస్తానని ఆయన తెలిపారు మహిళలకు ఇంద్ర డైరీ ద్వారా పాడి గేదెల పంపిణీ కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు హైదరాబాదులో ఉన్నా సరే మధిర నియోజకవర్గం లో ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులోనే ఉంటానని తెలిపారు గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా స్థానిక ప్రజాప్రతినిధులతో గాని మండల స్థాయి లీడర్లతో కానీ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మడుపల్లి భాస్కర్ కూరపాటి కిషోర్ కన్నెబోయిన గోపి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బందెల నాగార్జున బిసి సెల్ మండల అధ్యక్షుడు చట్టు వెంకటేశ్వర్లు ఇనుకుల్లా సూరారెడ్డి ఎంపీటీసీ ఒర్సు వీరభద్రం వంగూరి రమేష్ సుబ్బయ్య హదం సాబ్ బొప్పారం మాజీ సర్పంచ్ గొస్యబి గ్రామ శాఖ అధ్యక్షుడు అలీమ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామాల్లో అస్తవ్యస్తంగా పారిశుధ్యం

# నడవడానికి వీలులేని రోడ్లు

**కానరాని దోమల నివారణ ఫాగింగ్ మిషన్లు**

**పర్యవేక్షణ మరిచిన ప్రత్యేక అధికారులు**



**తిరుమలాయపాలెం, జూన్ 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలో అస్తవ్యస్తంగా డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడ చూసినా పారిశుధ్యం మండల కేంద్రంలో సైతం వర్షాకాలంలో నడవడానికి వీలులేని రోడ్లు సర్పంచుల పదవి కాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమై నాలుగు మాసాలు కావస్తున్నప్పటికీ పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన కనిపించడం లేదు దీంతో గ్రామాలన్నీ పారిశుధ్యంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయింది పల్లెల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో మురికి కాలువలు చెత్తచెదారంతో నిండిపోయి డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వ్యాపించడంతో ప్రజలు ఆసుపత్రులు పాలవుతున్నారు గ్రామాల్లో కార్యదర్శిలు నామ మాత్రం పనులు చేస్తూ తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో పల్లెల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మండలం లో బచ్చోడు, బచ్చోడు తండా, బీరోలు, దమ్మాయిగూడెం, ఇస్లావత్ తండా, పాతర్లపాడు పలు గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయటం లేదని ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు మండలం లో 40 పంచాయతీలు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులు పదవి కాలం ముగిసిపోవడంతో ఈ గ్రామాలకు ప్రత్యేక అధికారులు, మండల జిల్లా స్థాయి గెజిటెడ్ అధికారి మండల కేంద్రంకు ఉండగా తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఏవో తదితర అధికారులు ఒక్కొక్కరికి ఒక్కో గ్రామం చొప్పున గ్రామాల కేటాయిస్తూ ప్రత్యేక అధికారులుగా ఫిబ్రవరి మూడున కలెక్టర్ నియమించారు కానీ పదవి బాధ్యతలు చేపట్టిన అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో గ్రామాల అభివృద్ధి నిలిచిపోయి వార్డుల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాల పాలు అవుతున్నారు గ్రామాల ప్రత్యేక అధికారులుగా పదవి బాధ్యతలు చేపట్టి రెండు నెలలు కావస్తున్న గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో మురికి కాలువలు చెత్త చెదారంతో నిండిపోయి ఈగలు, దోమలకు ఆవాసాలుగా మారి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు దీంతో ప్రజలు ఆసుపత్రుల్లో చేరి వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేయకపోవడంతో, శానిటేషన్ చర్యలు చేపట్టకపోవడంతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయి అంతేకాకుండా దోమల నివారణకు కనీస సౌకర్యాలు చేపట్టడం లేదని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు పెద్ద గ్రామాలతో పాటు చిన్న గ్రామాల్లో సైతం ప్రత్యేక అధికారులు కన్నెత్తి చూడడం లేదని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రజలు ఆవేదన చెందుతున్నారు

# ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు కృషి

**బిఆర్ఎస్ బలహీనత బిజెపికి బలమైంది**

**నిరంతరంగా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ**

**బొగ్గు బ్లాకుల వేలం పై ఐదు నుంచి ఆందోళనలు**

**మీడియా సమావేశంలో కూనంనేని**




**ఖమ్మం ప్రతినిధి , జూన్ 30 ప్రజా జ్యోతి:** తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు సిపిఐ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతుందని అందుకు తగిన కార్యాచరణ రూపొందించనున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ అంతర్భాగంగా ఉందని చైతన్య వంతమైన ఈ రాష్ట్రంలో బిజెపికి అవకాశం దక్కదన్నారు. నిర్మాణం లేకుండా సెంటిమెంట్ పై ఆధారపడిన బిఆర్ఎస్ అధికారంలో లేకుండా బతకడం కష్టమని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ లేదా ఇతర రాజకీయ పక్షాలకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు సిపిఐకి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి సమావేశ నిర్ణయాలను ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి 10 జిల్లాల్లోను కమ్యూనిస్టు పార్టీకి నిర్మాణం ఉందని దానిని మరింత విస్తృత పరిస్తే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. బలమైన ప్రాంతాలను పార్టీ విస్తృతికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పొత్తులు అనివార్యమవుతున్నాయని కాని ఇదే సమయంలో ఇతరులపై ఆధారపడే అవకాశం రాకుండా భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తున్నామని కూనంనేని తెలిపారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కమ్యూనిస్టులు బలంగా ఉన్నచోట కాంగ్రెస్ భారీ మెజార్టీతో -విజయం సాధించిందని కమ్యూనిస్టులు బలహీనంగా ఉన్నచోట బిజెపి గెలిచిందన్నారు. కాంగ్రెస్ సైతం ఈ వాస్తవాన్ని గుర్తించాలని -పలుకుబడి కలిగి ప్రజల్లో సానుకూల భావనతో ఉన్న కమ్యూనిస్టులను గుర్తించాలని డిఎంకె మాదిరి మిత్ర పక్షాలకు కూడా సరైన అవకాశాలు కల్పించాలని కూనంనేని సూచించారు. కమ్యూనిస్టుల కార్యాచరణ, బిజెపి వ్యతిరేక ప్రచారం నిర్వహించడం వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా తగ్గిందని సాంబశివరావు తెలిపారు. బిజెపి మతోన్మాద ప్రచారాన్ని తిప్పికొడుతూ దేశ వ్యాప్తంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడం జరిగిందని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అంశాల వారీగా మద్దతునిస్తూనే ప్రజా సమస్యలు ముఖ్యంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం, రైతులు, కూలీలు, మధ్య తరగతి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపియేతర రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకు సిపిఐ సిద్ధమవుతుందన్నారు. ఇందు కొరకు ఒక పక్క ఆందోళనలు మరో పక్క సైద్ధాంతిక శిక్షణ ప్రచారాలను ముమ్మరం చేస్తామని ఆయన తెలిపారు.

**బిజెపి, బిఆర్ఎస్ దొందు దొందే :**

బొగ్గు బ్లాకుల విషయంలో బిజెపి, బిఆర్ఎస్ ది ఒక్కటే వైఖరి అని బిజెపి, ఎంఎండిఆర్ చట్టాన్ని తీసుకు వస్తుంటే బిఆర్ఎస్ మద్దతునిచ్చిందని సాంబశివరావు తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మొదలైందని కోయగూడెం అరవిందో కంపెనీకి -మరో చోట అవంతి కంపెనీకి కట్టబెట్టి ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆయన తెలిపారు. బొగ్గు బావుల విషయంలో బిజెపి కి చెందిన కేంద్ర మంత్రి కిషన్రెడ్డి అబద్ధాలు చెప్పడంలో మోడీనే మించి పోయారన్నారు. ఇతర రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలకు బొగ్గు ఉత్పత్తిని అప్పగించినప్పుడు తెలంగాణలో ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. చట్ట విరుద్ధమైన బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకుంటామన్నారు. వేలాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై ఐదు నుంచి ఆందోళనలు చేస్తామని సాంబశివరావు తెలిపారు. జూలై ఐదున కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో ఆందోళనలు చేస్తామని బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకునేంత వరకు. తమ ఆందోళన కొనసాగుతుందని సాంబశివరావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు ఒకటిన కలెక్టరేట్లను ముట్టడించాలని సిపిఐ నిర్ణయించిందన్నారు. సమావేశంలో తీసుకున్న కార్యాచరణను అమలు చేస్తూ హన్మకొండలో పార్టీ నిర్మాణ కౌన్సిల్ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని సాంబశివరావు తెలిపారు. మీడియా సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, పర్స పద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, బాల మల్లేష్, బాల నర్సింహా, కె. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక మహాజన సమావేశానికి హాజరైన మువ్వ విజయబాబు



**పెనుబల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెనుబల్లి శాఖ నందు ఆదివారం ప్రత్యేక మహా జనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెనుబల్లి సొసైటీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర విద్య మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మువ్వా విజయబాబు రైతుల యొక్క సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుబల్లి సొసైటీ డైరెక్టర్లు, రైతులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

పెనుబల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి): మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ, మాదిగల ఆత్మగౌరవ కవాతు సభ జయప్రదం కోసం తమ విస్తృత ప్రచారంలో భాగంగా ఆదివారం పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామం చేరుకున్నారు. మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం జులై 7 నాటికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏళ్ల సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో జాతీయస్థాయిలో జరుగు మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని జిల్లా లోని అన్ని మండలాలు, గ్రామాలలో తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ జులై 6వ తారీకు లోపు అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణలు చేయాలని, ప్రతి విద్యార్థి, యువకుడు, మాదిగల ఆత్మగౌరవ కవాతు సభకు తప్పకుండా వచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ దాదాపు మూడు దశాబ్దాలుగా షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)లో ఉప-వర్గీకరణ కోసం, దేశంలోని అట్టడుగున ఉన్న పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, వృద్ధులు వితంతువుల పెన్షన్ల కోసం పోరాటం చేయడం జరిగిందని.

# ఆర్.ఎం.పి లకు అండగా సీఐటీయూ ఉంటుంది

**సీఐటీయూ జిల్లా నాయకులు: విఠల్**

**దాడులు ఆపకపోతే ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తాం:**

**ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అధ్యాక్షకార్యదర్శులు**

**పెనుబల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలో ని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం కల్లూరు పెనుబల్లి వేంసూరు మండలాల ముఖ్య నాయకులతో పెనుబల్లి, వేంసూరు మండలాధ్యక్షుడు యం. రమేష్ క్రిష్ణమోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ ఖమ్మం జిల్లా నాయకులు చలమాల విఠల్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విటల్ మాట్లాడుతూ జిల్లా లో ఉన్న ఆర్ఎంపి, పియంపిలకు అండగా జాతీయ కార్మిక సంఘం సీఐటీయూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆర్ఎంపిల సమస్యలు పరిష్కరం కోసం సీఐటీయూ పోరాడుతుందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థ ఏమాత్రం బాగోలేదని ప్రజలకు ప్రత్యామ్నాయం మార్గాలు చూపకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే గ్రామీణ వైద్యులను నిర్మిలించాలి అనుకోవడం సరియైందకాదన్నారు. ఆశాలు అంగన్వాడీలు పంచాయతీ కార్మికుల ఇతరత అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు యూనియన్ లు ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు కూడా యూనియన్ ఉండాలన్నారు. ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ప్రభుత్వ వైద్య రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యాసంఘాలన్నీ ఏకతాటిపైకి వస్తే ధైర్యంగా ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోవచ్చునని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎంసి, టిఎస్ఎంసి లు సంయుక్తంగా గ్రామీణ వైద్యులపై చేస్తున్న దాడులను ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ వైద్య లంతా కలిసి ఐక్య ఉద్యమాలు చేపడతామని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అధ్యాక్షకార్యదర్శులు బొమ్మినేని కొండలరావు, బోయినపల్లి శ్రీనివాస్ రావు లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భ్రూణహత్యలు అబార్షన్ లు లాంటి తప్పుడు వ్యవహారాలకు మనమంతా దూరంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని ఎమర్జెన్సీ కేసులు ఉంటే ఖమ్మం హైయ్యర్ సెంటర్ లకు రిఫర్ చేయాలన్నారు. ఎన్ఎంసి టిఎస్ఎంసి లు క్లినిక్ లపై దాడులు చేయడం దురదృష్టకరమని తమకు ప్రజల మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా, మల్లు మురహరి, కాంతారావు, కనకరావు, లక్ష్మయ్య, సురేష్, రమేష్, రాములు, వెంకటేశ్వర్లు, వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు తిరపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యం అందించడం ఒక సామాజిక బాధ్యత



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 30 ప్రజా జ్యోతి:** వైద్యం అందించడం ఒక సామాజిక బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఅన్నారు. ఆదివారం నెహ్రూ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సంభాద్రి హాస్పిటల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ముఖ్య నాయకులు నగర మేయర్ పూనకొల్లు నీరజ గారు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకంపై రైతుల సలహాలు

**10 ఎకరాలకు రైతుబంధు పరిమితం చేయాలి**

కల్లూరు జూన్ 30(ప్రజా జ్యోతి) : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని విశాల సహకార పరపతి సంఘం కార్యాలయంలో అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు ఆధ్వర్యంలో రైతు భరోసా పథకంపై రైతులు పాల్గొని వారి అభిప్రాయాలను తెలిపారు.రైతులు లక్కినేని రఘు,జాస్తి శ్రీనివాసరావు,దరావత్ మోహన్,నందిగామ ప్రసాద్,రావి సూర్యనారాయణ, యాచవరపు వెంకటేశ్వరావు మాట్లాడుతూ రైతు బంధు పథకం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రైతుబంధు పథకం అమలు చేయాలని,2018 నుంచి మొదలైన రైతుబంధు పథకం మొదట ఎకరాకు 4వేలు,తర్వాత 5వేల రూపాయలు చొప్పున ఇవ్వటం జరిగిందని,ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతన్నలకు రైతు భరోసా అమలు చేయాలని అన్నారు. రైతు భరోసా పది ఎకరాలకు పరిమితం చేసి,సీలింగ్ యాక్ట్ చట్టం ప్రకారం ప్రతి రైతుకు 25 ఎకరాలు ఉండేలా,అలాగే 25 ఎకరాల్లో ఎంతవరకు సాగు చేస్తున్నారో సర్వే చేసి అంత భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా కౌలు రైతులను దృష్టిలో పెట్టుకొని వారికి కూడా రైతు భరోసా ఇవ్వాలని వారన్నారు.రైతు భరోసాకు రేషన్ కార్డ్ తో సంబంధం లేకుండా రైతు భరోసా,రుణమాఫీ అమలు చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులకు అడిగిన డిఏ కంటే ఎక్కువ ఇచ్చారని,లక్ష రూపాయలు జీతం తీసుకుంటున్న ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించిన ఈ ప్రభుత్వం కష్టాన్ని నమ్ముకుని ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎండనక వాననక పంటలు పండిస్తున్న రైతన్నలపై ఎందుకు ఈ కక్షపూరిత ఆలోచన విధానం అమలు చేయాలని చూస్తుందనీ ఇలాంటి ఆలోచనా విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, ఎంత పొలం సాగు చేస్తే అంత పొలానికి రైతుబంధు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఏఓ నీరజ,అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీదేవి,కళ్యాణి,శంకర్, ఏవో రూప,సీఈవో బీరవల్లి శ్రీనివాసరావు,రైతులు దామాల రాజు,పెద్ద బోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ గోపిరెడ్డి,బుర్రి వీరయ్య,ఉబ్బెన బాబురావు,ఉబ్బన కరుణాకర్, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



# పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చుల వివరాలు తెలియజేయాలి

**ఖమ్మం టౌన్, జూన్ 30 ప్రజా జ్యోతి:** ఇటీవలి పార్లమెంట్ సాధారణ ఎన్నికలు-2024 లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు అందజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి, ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో చివరి అడుగు ఉందని, ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉందన్నారు. అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి రికన్ సైల్ చేసి, ధృవీకరణకు గాను వ్యయ పరిశీలకులు జిల్లాకు వచ్చారని, వ్యయానికి సంబంధించి అన్ని ధృవీకరణలు, నివేదికలను వెంటనే సమర్పించాలన్నారు. షెడ్యూల్ 1 నుండి 11లో అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు.




పార్ట్ సమర్పించాలన్నారు. అఫిడవిట్, 20 వేలకు మించకుండా జరిగిన నగదు లావాదేవీలు, బ్యాంకు ఖాతా నివేదిక సమర్పించాలన్నారు. అందరు అభ్యర్థులు అకౌంట్స్ పరిశీలన పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బిడిఆర్డీవో సన్యాసయ్య, డిసిఓ ఖుర్షీద్, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పోటీ అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టించి ప్రజలకు పంచుతాం

**మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దుతాం**

**అన్ని వర్గాలకు అండగా ఇందిరమ్మ రాజ్యం**

**ఉప ముఖ్యమంత్రి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క**





**మధిర జూన్ 29 ప్రజాజ్యోతి :** గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రజలకు సంపదను సమానంగా పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు ఆదివారం మండల పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం చింతకాని లో పలు కార్యక్రమాల్లో పాల్గొని మధిరకు చేరుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు మధిర మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు ప్రజలు అధికారులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు ముందుగా మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో 30 కోట్ల రూపాయల తో వంగవీడు గ్రామం నుండి మోటమర్రి ఆలపాడు బోనకల్లు గ్రామాల వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా అక్కడ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మల్లు భట్టి విక్రమార్కకు పూలతో డప్పు మేళలతో భారీగా స్వాగతం పలికారు అనంతరం మండల పరిధిలోని చిలుకూరు గ్రామ చేరుకొని అక్కడ నుండి తొండలకోపవరం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి త్వరితగతన రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు అనంతరం అక్కడ నుండి మర్లపాడు మాటూరు గ్రామాలకు చేరుకొని అక్కడ నిర్మించనున్న బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల నిర్వహణకు కచ్చితంగా కట్టుబడి ఉందని అన్నారు గత దశాబ్ద టిఆర్ఎస్ పాలనలో అప్పుల పాలన తెలంగాణను ఆర్థిక సంక్షేపం నుంచి గట్టెక్కిస్తున్నామని సంపాదన సృష్టించి ప్రతి రూపాయి ప్రజలకే పంచుతామన్నారు వారి ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీసేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు స్వయం సహాయక సంఘాలను పెద్ద ఎత్తున రుణాలు అందించి వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటున అందిస్తుందన్నారు ప్రతి చిన్న పెద్ద గ్రామపంచాయతీకి వీటి రోడ్ల నిర్మాణాలను చేపట్టి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అతుల్ కుమార్ అంజన్ కు సిపిఐ నివాళి

ఖమ్మం టౌన్, జూన్ 30 ప్రజా జ్యోతి: భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజన్ కు సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాల సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అతుల్ కుమార్ అంజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యునిగా అఖిల భారత రైతు సంఘం జాతీయ అధ్యక్షునిగా పని చేసిన అంజన్ కుమార్ ఇటీవల మరణించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ విద్యార్థి, యువజన ఉద్యమాల నుంచి అతుల్ కుమార్ అంజన్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ వచ్చారన్నారు. అంజన్ కుమార్ నిబద్ధత గల కమ్యూనిస్టు అని రైతాంగ సమస్యలపై అవగాహన కలిగిన అంజన్ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేశారని ఆయన సేవలు మరువ లేనివని, మరపురానివని నారాయణ తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పర్స పద్మ, బాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.